బీఎస్పీ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీఎస్పీ నేతలు

మల్లాపూర్: బహుజన్ సమాజ్ పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం నాచారంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అప్పారావు మాట్లాడుతూ.. కాన్సీరాం, బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆలోచనలతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించి బడుగు, బలహీనవర్గాల్లో బలాన్ని నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి మింద్రాల నర్సింగ్‌రావు తదితరులున్నారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను మల్లాపూర్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. మల్కాజిగిరి ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ గణేష్, చర్లపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

స్క్రాప్ గోడౌన్‌లో అగ్నిప్రమాదం



ప్రమాదంలో ఎగిసిపడుతున్న మంటలు

బోడుప్పల్: గౌతమినగర్‌లో ఓ స్క్రాప్ గోడౌన్‌లో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది.పెద్దఎత్తున మంటలు ఎగిసి పడటంతో స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్లు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

వృద్ధుడి అదృశ్యం



సుబ్రహ్మణ్యశాస్త్రి

కుషాయిగూడ: ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్. సుబ్రహ్మణ్యశాస్త్రి(83) అనే వ్యక్తి ఈనెల 13న సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మొబైల్ ఫోన్ ఇంట్లోనే పెట్టి వెళ్లడంతో కుటుంబసభ్యులు చుట్టపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో 14న కుమారుడు శ్యామలావరప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



మేడిపల్లి: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి ఉప్పల్ బస్‌డిపో ఎదురుగా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. దీంతో స్థానికులు 108 సాయంతో అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



కమలాదేవి (ఫైల్)

కుషాయిగూడ: ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన కమలాదేవి అనే మహిళ హైదరాబాద్‌లో స్థిరపడి కుషాయిగూడ పరిధిలోని కృష్ణానగర్ రోడ్డు నంబర్ 5లో ఒంటరిగా నివాసం ఉంటుంది. ఆదివారం ఆమె నివసిస్తున్న ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలాన్ని చేరుకుని తలుపులు పగులగొట్టి చూసేసరికి, కుళ్లిన స్థితిలో మృతదేహం ఉండటాన్ని గుర్తించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోడుప్పల్‌లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఈసీఐఎల్ చౌరస్తాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషారెడ్డి



మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్



యువత బాబాసాహెబ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల పరిధిలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆయన చిత్రపటం, విగ్రహాలకు వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని పలువురు నాయకులు సూచించారు. ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం

ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు



వెంకటాపురంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు



ఈసీఐఎల్ చౌరస్తాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



మల్లాపూర్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



ఆనంద్‌బాగ్‌లో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్ శ్రవణ్



ఉప్పల్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు



నాచారంలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శాంతి



హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్



కుషాయిగూడలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



మౌలాలిలో కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్



చిలుకానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్



ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి



సుభాష్‌నగర్‌లో మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్



నెహ్రూనగర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఆనంద్‌బాగ్‌లో సీఐటీయూ ఆశావర్కర్ల యూనియన్ సభ్యులు

'మనువాద విముక్తికి పోరాటం చేయాలి'



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీఎస్ బోస్

కాప్రా: అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో 'అంబేడ్కర్–రాజ్యాంగం–కార్మికవర్గం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీఎస్ బోస్ మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టిపీడుస్తున్న మనువాదాన్ని తగలబెట్టాలని, ఆ దిశగా విముక్తి కోసం నడిపించిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. సీపీఐ నేతలు నారా నర్సింహా, రాఘవేంద్రరావు, స్వామిదాస్, జాన్, సుబ్బు, రాజమౌళి, సాయిలు, ప్రసాద్, జోషి, మోహన్, సుధాకర్, ధర్మేంద్ర, సతీష్‌కుమార్ తదితరులున్నారు.

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం



పుస్తకావిష్కరణలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు తదితరులు

మల్కాజిగిరి: ఐకమత్యంతో ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోగల్గుతామని మాజీమంత్రి వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావులు అన్నారు. సోమవారం మల్కాజిగిరి బృందావన్ గార్డెన్స్‌లో కాప్రా నగర బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన వివాహ పరిచయ వేదికకు వారు హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా బ్రాహ్మణులు ఏకతాటిపై ఉన్నప్పుడే ఏదైనా సాధించుకోగల్గుతామన్నారు. లాభాపేక్ష లేకుండా 26 ఏళ్లుగా వివాహ పరిచయవేదికను నిర్వహించడం హర్షనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు శ్రవణ్, సునీత, కేకేబీపీ శర్మ, రాంబాబు, ఎంవీశాస్త్రి, వాసుదేవరావు, వేణుగోపాల్, ఆర్‌కె.మూర్తి, చారి తదితరులున్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం



అల్వాల్: మచ్చబొల్లారంలోని బొడ్రాయి మొదటి వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు బోనాలతో సీతలమ్మదేవికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా 'విషు' వేడుకలు

కాప్రా: మలయాళీల నూతన సంవత్సరం విషు వేడుకలు కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ అనురాగ్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. విభిన్న సంస్కృతులకు నిలయమైన మనదేశంలో ఈ వేడుకలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని స్కూల్ ఫౌండర్ డాక్టర్ రామ్ అన్నారు. ప్రత్యేక అలంకరణలు ఆకట్టుకున్నాయి. స్కూల్ డైరెక్టర్ బిందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ



అభియాన్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్: మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ నెహ్రూనగర్, అశోక్‌నగర్‌లో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కో– ఆర్డినేటర్ శోభారాణి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్‌ను అవమానించేలా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడారన్నారు. రాజ్యాంగ హక్కులను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ధన్‌పాల్‌రెడ్డి, సీతారామ్‌రెడ్డి, అంజయ్య, ప్రసాద్, బొంగోని ఉముష్‌గౌడ్, నెమలి అనిల్, ఎస్వీ కిట్టు, ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



రామంతాపూర్: రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ విభాగం సౌజన్యంతో రామంతాపూర్ సీనియర్ సిటిజన్ సంఘం ఆధ్వర్యంలో సిటిజన్ భవనంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అనుభవం గల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారులచే కీళ్లవాతం చర్మరోగాలు, మూత్రంలో రాళ్లు, షుగర్, శ్వాసకోశ వ్యాధులు, స్త్రీ సంబంధిత వ్యాధులు కంటిపరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షుడు ఎస్.కపర్తీశ్వర్, వెంకట్‌రెడ్డి, బీఎల్. శ్రీనివాసులు, డాక్టర్ నాగరాజు, సిటిజన్ సంఘం ప్రతినిధులతో పాటు ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నాగరాజు, అచ్యుత్‌రావు, శ్రీధర్‌రావు తదితరులున్నారు.

హద్దుల నిర్ధారణకు పడిగాపులు!

- భూవిస్తీర్ణంలో వ్యత్యాసాలు.. పెరుగుతున్న హద్దుల గొడవలు
- భూ సమస్యలపై అధికమవుతున్న ఫిర్యాదులు
- సర్వే కోసం నెలల తరబడి ఎదురు చూపులు
- సిబ్బంది కొరతతో పేరుకుపోతున్న దరఖాస్తులు

భూసర్వేలో నెలకొన్న నిర్లక్ష్యం కారణంగా భూవివాదాలు అధికమవుతున్నాయి. ల్యాండ్ సర్వే కోసం అవసరమైన ఫీజులు చెల్లించి దరఖాస్తు చేసుకున్న ఫిర్యాదుదారులు నెలల తరబడి ఎదురు చూడాల్సివస్తోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో ల్యాండ్ సర్వే ఏడీ పోస్టు ఖాళీ అయి.. ఆరు నెలలు కావస్తున్నా.. ఇప్పటి వరకు నియామకాల్లో జాప్యం కారణంగా దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా అధికారికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించటంతో దేనికి న్యాయం చేయలేకపోతున్నారనే విమర్శలు ఎదురౌతున్నాయి.

అరకొరగా సర్వేయర్లు.. స్పందించని వైనం..

అరకొరగా ఉన్న సర్వేయర్లు కూడా సకాలంలో స్పందించకపోవటంతో భూవివాదాలకు సంబంధించిన దరఖాస్తులు వందల్లో పెరుగుతున్నాయి. దీంతో పలు సంస్థలు, ప్రైవేట్, ప్రభుత్వ భూయాజమానుల మధ్య భూ సరిహద్దు వివాదాలు పతాక స్థాయికి చేరుతున్నాయి.

◆ గ్రామాలు, పురపాలక సంఘాలు, బస్తీల్లో భూవివాదాలు సకాలంలో పరిష్కారానికి నోచుకోకపోవడంతో పోలీస్ కేసులు, గొడవల వరకు వెళ్తున్నాయి. మరోపక్క మండల, డివిజన్ రెవెన్యూ కార్యాయాలతో సహా జిల్లా ల్యాండ్ సర్వేశాఖలో ప్రతిరోజు భూసర్వేకు సంబంధించిన దరఖాస్తులు కప్పలు, తెప్పలుగా పేరుకుపోవడంతో వారికి తలకు మించిన భారమవుతోంది.

◆ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో సత్వర సమాచారం నిమిత్తం ప్రైవేట్ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో భూసర్వే చేపట్టడం వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

◆ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 18 మంది సర్వేయర్లు, నలుగురు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు ఉన్నప్పటికీ భూసరిహద్దు వివాదాల పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఘట్‌కేసర్, బాలానగర్, శామీర్‌పేట, కీసర, మేడ్చల్, ఉప్పల్, కాప్రా, మేడిపల్లి, కూకట్‌పల్లి, దుండిగల్ తదితర మండలాలతో సహా పలు పురపాలకసంఘాలు, బస్తీల్లో పేరుకపోయిన భూ సరిహద్దు వివాదాలు తార్కాణంగా పేర్కొంటున్నారు.



◆ కొన్ని గ్రామాల్లోని భూ సరిహద్దు వివాదాలు ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీస్తున్నాయి. ప్రతి మండలంలో భూవివాదాలకు సంబంధించిన దరఖాస్తులు 40 నుంచి 50 చొప్పున వస్తుండటంతో జిల్లా పరిధిలోని 15 మండలాల పరిధిలో వందలాదిగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

◆ కాప్రా మండలం మల్లాపూర్ డివిజన్‌లోని గోకుల్‌నగర్‌కు చెందిన సుబ్బారావు అనే వ్యక్తి భూసర్వే కోసం సంబంధిత ఫీజులన్నీ ఆన్‌లైన్ ద్వారా చెల్లించి, జనవరిలో దరఖాస్తును కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో అందజేశారు. ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోకపోగా.. ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదు. ఇలాంటి భూసర్వేకు సంబంధించిన దరఖాస్తులు నగర జిల్లాలలో వందలాదిగా పేరుకుపోయాయి.

◆ ఒక్కో భూ సర్వే దరఖాస్తును 45 రోజుల్లో పరిష్కరించాల్సి ఉన్నప్పటికీ ,4–5 నెలలు గడుస్తున్నా.. దస్త్రాలు ముందుకు కదలకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు భూవివాదాలపై కొన్నిసార్లు ఇరువర్గాలు స్పందించకపోవడం, పంట పొలాలు సాగులో ఉండటం, సిబ్బంది కొరత వంటి కారణాలు వల్ల భూసర్వే సకాలంలో పూర్తి చేయలేకపోతున్నామన్న వాదనలు కూడా అధికార వర్గాల నుంచి లేకపోలేదు. ఈ జాప్యంపై అధికార యంత్రాంగం సత్వరమే స్పందించి, న్యాయం చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.